నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 19 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# ప్రొద్దుటూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు



ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్ : విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడుల నేప థ్యంలో విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ జి. శ్రీని వాసులు మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న శ్రీరామ ఆయిల్ పరిశ్రమ లో పామాయిల్ కొనుగోలు తయారు చేయుటకు ఫుడ్ లైసెన్స్ లేదన్నారు. తూనికలు కొలతల అధికారులు పరిశీలించిన సమయంలో నిబంధనల ప్రకారం ఉండాల్సిన ముద్రలు లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు వివరిం చారు. ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత పరిశీలనలో అనుమతులు లేకపోవడంతో నోటీసులు ఇచ్చారని అలాగే పామాయిల్ ఇతర ఆయిల్స్ సంబంధించి శాంపిల్స్ సేకరించినట్లు చెప్పారు. కల్తీ ఉన్నట్లు తెలిపే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పామాయిల్ నిర్వహణ విషయంలో 10 టన్నులు తేడాలు ఉన్నాయని వీటన్నింటికీ సంబంధించి 6ఎ కేసు నమోదు చేశామని చెప్పారు. సఫా ఆయిల్ ప్యాకెట్లు తయారు చేసే వారిపై కూడా కేసు నమోదు చేశామని ప్యాకెట్ పై ఉన్న నిర్వహణ విషయంలో తేడాలు ఉన్నాయని వివరించారు. పండుగ సీజన్లలో ఎవరైనా అధిక ధరలకు విక్రయించడం వారికి అనుమతి ఉన్న మేరకే కాకుండా ఎక్కువ స్టాక్ ను నిలువ చేసుకున్న వారిపై కూడా తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రాల్లో నవంబర్ 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణ ఏర్పాట్లపై.. రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్ కుమార్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్, రిక్రూట్మెంట్ మెడికల్ ఆఫీసర్ మేజర్ అమర్ దీప్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి జిలా కలెక్టర్ శివశంకర్ లోతేటి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఆర్మీలో జాయిన్ అయ్యే వారికోసం ఇప్పటికే వ్రాత పరీక్ష పూర్తయి అందులో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులు నిర్వహించేందుకు కడప జిల్లా కేంద్రంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం వేదికగా మారనుందన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీ ఫిజికల్ టెస్టుకు.. రాష్ట్రంలోని కర్నూలు, %ూూూ=% నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య మరియు శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. వారందరికీ కనీస, మౌలిక సదుపాయాలను కల్పించడంలో కడప నగర పాలక సంస్థ ప్రత్యేక ఏర్పాట్లను చేయాల్సి ఉందన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో మైదానంలో రిక్రూట్మెంట్ బోర్డు విధివిధానాలు అనుగుణంగా టెంట్లు, బారికేడ్లు, విద్యుత్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ తదితర మౌలిక ఏర్పాట్లను సమకూర్చాలన్నారు. శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. అక్టోబర్ 15వ తేదీ లోపు మౌలిక ఏర్పాట్లను సమకూర్చుకోవాలన్నారు. ఈ ఏర్పాట్లపై తదుపరి రెండు పర్యాయాలు సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.




ఇన్‌చార్జ్ ప్రకటనపై తికమక - అధికార ప్రకటన అంటూ సంబరాలు
ప్రకటన ఎక్కడ అంటే ఓడిన వారే ఇన్చార్జిలంటూ సమాధానాలు
మరి వంద రోజుల తర్వాత సంబరాలు ఎందుకో...
రాజంపేటలో నాయకుల తీరుపై సర్వత్ర విస్మయం
అధికార పార్టీ నాయకుల తీరుతో కార్యకర్తల అసంతృప్తి..

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా సుగవాసి బాలసుబ్రమణ్యం ను ప్రకటించారని ఆయన అనుచరులు సంబరాలు చేసుకోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి నుండి సోషల్ మీడియాలోనూ, కొన్ని పత్రికలలో సుగవాసి ని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా అధికారించిన ప్రకటించారని కోరు ఎక్కించడం చూసి పార్టీ అధిష్టానం నుండి ఆ అధికార ఆదేశాల ఎక్కడ అని ఆశగా ఎదురు చూసిన చాలామంది నాయకులకు నిరాశ మిగిలింది. మంగళవారం విజయవాడలో టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ టిడిపి ఇన్చార్జిలతో, ఓటమి చెందిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించి వారికి భవిష్యత్తులో చేపట్టిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు కానీ ఎక్కడా ఇన్చార్జిల ప్రకటన అంశమే రాలేదని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవేళ కొంతమంది చేస్తున్న హంగామా ప్రకారం అధికారికంగా ఇన్చార్జి ప్రకటన వస్తే పార్టీ ఆదేశాలు ప్రతి ఒక్కరూ శిరసా వహించాల్సిందేనని, అలా అధికారిక పట్టణ ద్వారా రాష్ట్ర కార్యాలయం నుండి అధ్యక్షులు వారి ఆదేశాల ప్రకారం ప్రకటన విడుదలయితే పార్టీ నిర్ణయం శిరోధార్యం అని పలువురు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. అయితే మంగళవారం జరిగిన సమావేశానికి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా పోయిన ఎన్నికల్లో ఓటమి చెందిన అభ్యర్థులే ఉంటారని అధికారికంగా ప్రకటన అయితే రాలేదు కానీ రాజంపేట నియోజకవర్గం లో కొంత మంది సుగవాసి అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. సంబరాలు చేసుకోవడమే కాకుండా సోషల్ మీడియాలో కూడా ప్రకటనలు చేస్తున్నారు. అయితే పార్టీ అఫీషియల్ పేజీలో కానీ, పార్టీ అఫీషియల్ రికార్డుల ప్రకారం ఇన్చార్జిల పేరుతో పాటు, ఓడిపోయిన అభ్యర్థుల జాబితాలు ఉంటాయి కానీ ఇప్పటికీ వాటిపై ఎటువంటి మార్పులు చేర్పులు జరగలేదని పలువురు తెలియజేస్తున్నారు. మరి అధికార ప్రకటన ఇన్చార్జిగా ఫలానా వ్యక్తి అని ఎక్కడ వచ్చింది, ఎవరు ప్రకటించారు అని అడిగితే మాత్రం ఓడిపోయిన అభ్యర్థి ఇన్చార్జి కదా అని అనుచరులు సమాధానం ఇస్తున్నారు. మరి రాజంపేటలో ఈ ఇన్చార్జిల గోల ఏంటో తెలియదు కానీ క్యాడర్ మాత్రం 2019 నుంచి 24 వరకు ఎలా అయితే పార్టీ ఒక విధానం లేకుండా 4లో

# ఈ డివైడర్ తొలగింపు ఎవరి లబ్ధి కోసం

## అధికారిక లేక అనధికారిక తొలిగింపా..




బద్వేల్, మేజర్‌న్యూస్: పట్టణ ప్రధాన రహదారి గుండా ఏర్పాటు చేసిన డివైడరున్ తొలగించి రహదారి ఏర్పాటుచెయ్యడం వల్ల ఎవరి లబ్ధికోసం అని ప్రజలు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పటణంలోని మైదుకూరు రోడ్డు వీరారెడ్డి కాలేజీ సమీపంలో నేషనల్ హైవే వారు నిర్మించిన డివైడర్‌ను తొలగించడం పట్ల స్థానికులు ఎవరి లబ్ధి కోసమని తొలగించారని ప్రజలు చర్చించుకుంటున్నారు. డివైడర్ తొలగింపు అధికారికంగానా లేక అనధికారికంగా తొలగించారా అని స్థానికులు విమర్శిస్తున్నారు. మరి కొందరు డివైడర్ తొలగించడం వలన సమీపంలో రాష్ట్ర మంత్రికి చెందిన కార్పొరేట్ పాఠశాల ఉండడం వల్ల వారి లబ్ధికోసం తొలగించి ఉంటారని పాఠశాల వాహనాలకు ప్రయాణం ప్రయాణం చేసేందుకు డివైడర్ అడ్డంగా ఉండడం వలన ఇబ్బంది కరంగా ఉండటం వలన తొలగించి ఉంటారని చర్చించుకోవడం విశేషం. ఏది ఏమైనాప్పటికీ అక్కడ డివైడర్ తొలగించిన ప్రదేశంలో రహదారి ఉన్నదని సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రహదారి గుండా వాహనదారులు పాఠశాల చెందిన విద్యార్థులు రూల్స్ పాటించకుండా రహదారి గుండా ప్రయాణిస్తున్నారు. డివైడర్ తొలగించిన విషయం సంబదిత అధికారులకు తెలిసిన తెలియనట్లు ఉండడం చాలాదారుణం అనివాపోతున్నారు. తొలగిచ్చిన ప్రదేశం సమీపంలో ఇరువైపులా రోడ్డు కు తొలగించిన వారే అడ్డంగా పోలీస్ వారి హెచ్చరిక బోర్డులనుపెట్టడం విశేషం. ఈ రహదారి 2లో

# ఆలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలి

## దేవాదాయ శాఖ కమిషనర్ విశ్వనాథ్



సుండుపల్లె మేజర్‌న్యూస్: సుండుపల్లి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని అన్న మయ్య జిల్లా దేవాదా యశాఖ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. సుండుపల్లె మండలం లోని విరూపాక్ష చెన్నకేశవ ఆలయాన్ని ఆ యన పరిశీలించారు. ఆలయానికి సంబంధించి ఎటువంటి బంగారం అయినా తప్పనిసరిగా రికార్డులకు నమోదు చేసి తీరాలని, ఆలయంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగా లన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి అనుమతి తప్పనిసరి అని వారు తెలియజేశారు. అదేవి ధంగా అన్యాక్రాంతమైన సుండుపల్లెమ్మ, ఓదివేటమ్మ ఆలయాల భూములను వారు పరిశీ లించారు. ఒకసారి ఆలయ రికార్డులలోకి ఏదైనా భూమి నమోదు అయితే అది తప్పకుండా సదరు దేవుడికి 4లో

## సంగ సముద్రం ఎంపీపీ స్కూల్ నందు పరిసరాల పరిశుభ్రత పబ్లిక్ వర్క్ షాప్



గోపవరం, మేజర్‌న్యూస్:గోపవరం మండలం గోపవరం గ్రామ పంచాయతీ నందు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం రెండో రోజు బాగంగా సంగసముద్రం ఎంపీపీస్కూల్ పరిసరాల పరిశుభ్రత, పబ్లిక్ వర్క్ షాప్ , మారథాన్ మరియు దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ మరియు అబేట్ స్ప్రే ను మురికి కాలవల నందు చల్లడమైనది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్కూల్ టిచర్స్, పిల్లలు, గ్రామ ప్రజలు మరియు హరిత రాయబరులు పాల్గొనడమైనది.

## నిబంధనలు అతిక్రమించిన ఆటో డ్రైవర్‌కు జైలు శిక్ష

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : మద్యం సేవించి ఆటో నడిపిన వ్యక్తికి 14 రోజుల జైలు శిక్ష, మరియు రూ. 2500 జరిమానా ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు విధించింది.వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తి కి 14 రోజుల జైలు శిక్ష, రూ 2500 జరిమానా విధిస్తూ కడప ఫస్ట్ స్పెషల్ జెఎస్‌సిఎం కోర్టు తీర్పు చెప్పింది. వివరాలు పఠాన్ అబ్దుల్ రెహమాన్, వయసు 22 సం.లు, ఈ నెల 17 వ తేదీన మద్యం సేవించి ఆటో నడుపుతూ కడప తాలూకా పోలీసు వారు బ్రీత్ అనలైజర్ సహాయముతో తనిఖీ నిర్వహించగా పట్టుబడ్డాడు. దీనిపై క్రైమ్ 314/2024గా 281 సెక్షన్ 185 ఎం వి యాక్టు సెక్షన్‌ల క్రింద ఎస్.ఐ. తాయర్ హుస్సేన్ కేసు నమోదు చేశారు. విచారణలో సాక్షాధారాలతో నేరం రుజువు కావడంతో ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మేజిస్ట్రేట్ మంగళ గౌరీ శిక్ష విధించినట్లు కడప తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపినారు.

## నేడు గుండె జబ్బుల నిపుణులు రాక

వేంపల్లె, మేజర్‌న్యూస్: గుండె జబ్బుల సంబంధిత ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి, నేడు గురువారం స్థానిక డాక్టర్ ఎస్‌ఎఫ్ బాషా హాస్పిటల్ కు రానున్నట్లు డాక్టర్ షాహీన్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గుండె జబ్బుల నిపుణులు అందుబాటులో ఉంటారని, సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్య సేవలు పొందవచ్చని వెల్లడించారు. చూట్టు మండలాల ప్రజలతో పాటు వేంపల్లె పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇసిజీ, ఇకో పరిక్షలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.

## ఈ డివైడర్ తొలగింపు ఎవరి లబ్ధి కోసం

(మొదటి పేజీ తరువాయి)



నేషనల్ హైవే కావడంతో కృష్ణపట్నం వెళ్లేందుకు భారీ వాహనాలు అదికంగా ప్రయాణిస్తుంటాయి . ఈ ప్రదేశంలో రహదారి ఉన్నట్లు సూచిక బోర్డ్స్ లేక పోవడంతో రహదారి గుండా గుండా ఏవైనా వాహనాలు అడ్డంగా ప్రయాణిస్తే ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నాయని పలువురు తెలుపుతున్నారు.హైవే కావడంతో రాత్రి వేళలో వాహనదారులు ఆదమరిచినట్లయితే రోడ్డులో సమీపంలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డుల వల్ల ప్రమాదాలు జరగవచ్చు అని భయాందోళనలకు గురవుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తొలగించిన ప్రదేశంలో రహదారి ఉన్నట్లు అధికారిక సూచిక బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదాలను జరగకుండా అరికట్టాలని పలువురు వాహనదారులు కోరుకుంటున్నారు.

## సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అమ్మగారిపల్లిలో ఫీవర్ సర్వే



వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అమ్మగారిపల్లి గ్రామంలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. అలాగే దోమల నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దోమ కాటు ద్వారా విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి వ్యాధులు దరిచేరకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తప్పని సరి పాటించాలని కోరారు. తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని, రాత్రి నిద్ర సమయంలో దోమ తెరలు వాడాలన్నారు. పిహెచ్సి సిహెచ్‌ఓ వెంకటరత్నం, సూపర్వైజర్ లక్షుమ్మ, హెల్త్ సిబ్బంది నాగభరణి, యశోదమ్మ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాల"లో "స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమం




పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల"లో "స్వభావ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత" మంగళవారం 17 సెప్టెంబరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు, 'స్వచ్ఛత' ప్రతిజ్ఞ చేసారు, అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకొని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా అందరు మంచి స్వభావాన్ని పొందగల్గుతారని అన్నారు. విద్యార్థులకు ముందుగా కళాశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని, ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలు తీసి చెత్తకుండీలో వేయాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నివేదిత కళాశాలలో జరగబోయే 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, జాతీయ సేవ పథకము అధికారులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు అరుణ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు




పులివెందుల మేజర్‌న్యూస్ : స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణములోని పలు ప్రాంతాలలో కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో దోమల నివారణకు యాంటి లార్వా లిక్విడ్ ను స్ప్రే చేయడం జరిగినది.అనంతరం నగరి గుట్ట నందు గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు మున్సిపల్ శానిటరీ వర్కర్లకు హెల్త్ చెకప్ కార్యక్రమం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్ స్నేహ ప్రత్యూష మరియు సచివాలయం శానిటరీ సెక్రటరిలు పాల్గొన్నారు.

## బి.మఠం స్మశానం ఆక్రమణలు తొలగించి ప్రహరీ గోడ నిర్మించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం మండలం కమిటీ కార్యదర్శి సానా గోవిందు ఆధ్వర్యంలో రెండవ రోజు "రాజకీయ శిక్షణ తరగతులు సందర్భంగా విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... 17 టీ.ఎం.సీ.లతో బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌ను, తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మితమై 40 సంవత్సరాలు దాటిందని ఇప్పటివరకు పంట కాలవలు పూర్తి చేయలేదని ప్రాజెక్టు సామర్థ్యం నీటితో ఇప్పటివరకు పూర్తిగా నింపలేదని, ఒకమారు మాత్రం 11 టీ.ఎం.సీ.లు పెట్టితే ప్రధాన కట్ట లీకేజీలు తీవ్రంగా బయటపడ్డాయని, కాంక్రీట్ వాల్ ప్రధాన కట్టకు నిర్మించాలని, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకుండా ఉడతా బత్తిగా లీకేజీలు మరమ్మత్తులు చేశారని, ఇది ఎప్పటికైనా ప్రమాదకరమన్నారు. బ్రహ్మంగారిమఠం జాతీయ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. బ్రహ్మంగారి మఠం నుండి బద్వేల్ కు వెళ్లే ప్రధాన ఆర్.అండ్.బి. రహదారిని నంది పల్లె వరకు, బ్రహ్మంగారిమఠం నుండి లింగాలదిన్నె పల్లె వరకు వెళ్లే రహదారిని డబల్ రోడ్డుగా మార్చాలని, పర్యావరణ పరిరక్షణ కేంద్రంగా చెట్ల పెంపకం చేయాలని, అప్పుడు మాత్రమే పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్య రవాణా బాగుంటుందని గుర్తు చేశారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం నందు ఇప్పటివరకు ఆర్టీసీ బస్టాండు నిర్మాణం కాకపోవటం భక్తులైన ప్రయాణికులకు ఎంత అసౌకర్యం ఉందో ఇప్పటికైనా గుర్తించి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం తక్షణం ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా ఉన్న విశాలమైన స్మశానం ఎకరాలకు ఎకరాలు ఆక్రములకు గురవుతోందని, వాటిని తొలగించి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, సిపిఎం మైదుకూరు మండల కార్యదర్శి ఎస్.షరీఫ్, లక్ష్మయ్య, బాలరాజు, జాకో, బి.రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు చోరీ

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందులలోని కడప రోడ్డులో ఉన్న గ్యాస్ గోడౌన్ సమీపంలో ఓ వృద్ధురాలు మెడలోనుంచి మూడున్నర తులాల బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలకు వెళితే సిగరెట్లు కొనడానికి వచ్చి దుకాణంలో ఉన్న మహిళ మెడలో నుంచి మూడున్నర తులాల విలువచేసే బంగారు గొలుసును లాక్కొని వెళ్లారని వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఏది ఏమైనప్పటికీ ఈ మధ్యకాలంలో పులివెందులలో వరుసగా దొంగతనాలు చోరీలు ఎక్కువగా జరుగుతుండడంతో ప్రజలు ఒక్కింత భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుకుంటున్నారు.

## జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు ఎంపిక




జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: అనంతపురంలో సెప్టెం బర్ 15 నిర్వహించి నటువంటి జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ పోటీల లో విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థి వి. విజయ చరాన్‌కు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. సాఫ్ట్బాల్ పోటీలు ఎంపికైన వి.జయచరణ్ కు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు పరిమళ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుల్లోనే కాకుండా ఆటల్లో కూడా ప్రతిభ చాటుతూ ముందుండడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, పిఈటీలు సంజీవ్, షాహిన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సహాయ పరికరాల శిబిరం



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్: రాజంపేట మండలం మన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విభిన్న ప్రతిభావంతులకు 24 వ తేదీన సహాయ పరికరాలు కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించబడును.రాజంపేట డివిజన్లోని విభిన్న ప్రతిభావంతులు వారికి కావలసిన పరికరాలు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ ప్రత్యేక శిబిరాన్ని హాజరయ్యే విభిన్న ప్రతిభావంతులు ఆధార్ కార్డు, యు డి ఐ డి కార్డు, సదరం సర్టిఫికెట్ మరియు రెండు పాస్పోర్టు సైజు ఫోటోలు వెంట తీసుకుని రావలెను. ఈ శిబిరం జిల్లా సంక్షేమ సంచాలకుల ఆధ్వర్యంలోనిర్వహించడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమము నందు ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా మరియు సభ్యులు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

# మండలానికి 324 క్వింటాళ్ల రాయితీ ఉలవలు మంజూరు


## మదనపల్లి వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ వెల్లడి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ప్రత్యామ్నాయ పంట పథకం ద్వారా 80 శాతం రాయితీపైన 324 క్వింటాళ్ల ఉలవలు విత్తనం మదనపల్లి మండలానికి కేటాయించారని మదనపల్లి వ్యవసాయ అధికారి నాగప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ అల్పవర్ష పాతం వలన పంటల సాగు తక్కువుగా వున్నందున,పంట సాగు పెంచేందుకు ఈ విత్తనాలను ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు అందజేయబడునని తెలిపారు. అవసరమైన రైతులు ముందుగా తమ వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకోవలని కోరారు.ఒక ఎకరాకు 10 కిలోల చొప్పున,10 కిలోల బస్తా ధర రాయితీ మినహాయించి రైతు రూ.174గా చెల్లించాలని నిర్ణయించబడిందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏం సాధించారని సంబరాలు

## కూటమినేతలను ప్రశ్నించిన సుందుపల్లె కోఆప్షన్ కలీం భాష



సుందుపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏం సాధించారని వందరోజుల సంబరాలు చేసుకుంటున్నారని సుందుపల్లె మండల కో ఆప్షన్ కలీం భాష ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులైన సందర్భంగా కూటమినేతలు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని, ఈ వంద రోజుల కాలంలో ఏ ఒక్కరికైనా ఏ ఒక్క సంక్షేమ పథకమైన అమలు చేశారా అని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికి తల్లికి వందనం పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా మంజూరు చేసిన పాపాన పోలేదని వారు విమర్శించారు. సూపర్ సిక్స్ అమలు ఎప్పటినుంచి చేస్తారో తెలియని పరిస్థితిలో ప్రస్తుతం ప్రభుత్వం ఉందని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు లేవంటూ చేతులెత్తేసిన వైనం నెలకొన్న విచిత్రమైన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని వారు ఎద్దేవా చేశారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత

## ఎంపిడిఓ సురేంద్రనాథ్



తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అని ఎంపిడిఓ సురేంద్రనాథ్ పేర్కొన్నారు, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం అధికారులు, కూటమి నాయకులు విద్యార్థులచే పూర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు, హరిత సర్కిల్లో మనవహారం నిర్వహించారు, అనంతరం విద్యార్థులు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా ఎంపిడిఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 02 వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,అంతకుముందు పరసుతోపు సెక్రటరీ సోముశేఖర్ ఆధ్వర్యంలో ఆదర్శం పాఠశాల విద్యార్థుల చే ఏటీగడ్డపల్లి నుంచి తంబల్లపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు, ఈకార్యక్రమంలో యంఈఓ త్యాగరాజు, ఏపియం గంగాధర్, ఎపిఓ అంజనప్ప, ఈఓఆర్డీ దీలిప్ కుమార్, టీడీపీ నాయకులు పురుషోత్తం, సిద్దమ్మ,మండల మహిళా సంఘం అధ్యక్షురాలు రామలక్ష్మి, సాంబశివ రెడ్డి,శివకుమార్, వెంకట రెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు గోల్డెన్ వ్యాలీ యాజమాన్యం విరాళం

కురబలకోట,మేజర్‌న్యూస్ : ఇటీవల విజయవాడతో తదితర ప్రాంతాల్లో వరదలు రావడం, వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.మరి కొంతమంది చనిపోయన సంగతి తెలిసిందే.బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు మూడు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాల తరపున గోల్డెన్ వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాల అధినేత,ఇంజనీరింగ్ కాలేజెస్ అసోసియేషన్ రాయలసీమ జోన్ సెక్రటరీ,ఎన్.వి.రమణారెడ్డి 11 లక్షల చెక్కను మంత్రి నారా లోకేష్ చేతికి అందజేశారు.ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్ కలిసి ఈ చెక్కును అందజేయడం జరిగింది.ఇంజనీరింగ్ అసోసియేషన్ తరుపున 6 కోట్ల రూపాయలను ఇంతవరకు ఆర్థిక సాయం అందచేయడం జరిగిందని ఎన్.వి.రమణారెడ్డి తెలిపారు.వరద బాధితుల కోసం ఆర్థిక సాయం చేసిన ఎన్.వి.రమణారెడ్డితోపాటు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలను మంత్రి నారా లోకేష్ అభినందించారు.

# జేఎన్టీయూ కళాశాల ఇండోర్ స్టేడియం నిర్మాణం పై విచారణ చేపట్టాలి




కలికిరి మేజర్ న్యూస్ : జేఎన్టీయూ కలికిరి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కాలేజ్, ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్ కృష్ణయ్య ను అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ రిజిస్ట్రార్లుగా నియమించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. 2015-18లో జేఎన్టీయూ కలికిరి పరిధిలో ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్ కృష్ణయ్యకు ఇటీవల జేఎన్టీయూ రిజిస్ట్రార్ ఎలా పదవి ఇస్తారని ప్రశ్నించారు. ఈసీ ఆమోదం లేకుండా రూ.80 కోట్ల పనులు డీఈపీ ఇచ్చారని తెలిపారు. రూ.45 కోట్లుఅదనంగా చెల్లించారని లోకాయుక్తలో కేసు కూడా నమోదైందని గుర్తు చేశారు. ఆడిట్ జనరల్ విచారణలో కూడా అవినీతి జరిగినట్లు నిర్ధారణ అయ్యిందని తెలిపారు. అలాంటి వారికి ఉన్నత పదవులు కట్టబెట్టడం సరైంది కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ చేపట్టి వివరణ ఇవ్వాలని విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులిచ్చారని, ఇప్పుడు ఆయన ఏ విధంగా సహకరిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ్ కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి వినయ్, మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కమలాకర్ మరియు ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



రామాపురం, మేజర్‌న్యూస్ : రామాపురం మండలం నుంచి అన్నమయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులు పిచ్చిరెడ్డి, మనోహర్, భూషణ్ రెడ్డి, వసుందర, అమృతవల్లి, రాణి, శ్రీరాములు నాయక్, రెడ్డయ్యలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీలకంఠరావుపేట నందు బుధవారం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు , జయచంద్ర, ప్రధానోపాధ్యాయులు సుజాత, హిలాల్, ఉపాధ్యాయ సంఘ నాయకులు రామచంద్ర, గోపికృష్ణ, వెంకటరామిరెడ్డి, విశ్వనాథ, ఇతర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐటిఐలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోండి

## ఇంచార్జి ప్రిన్సిపాల్ నాగరాజు



తంబల్లపల్లి,మేజర్‌న్యూస్: తంబల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ నందు ఖాళీ సీట్ల భర్తీకి నాలుగో విడత దరఖాస్తు ఆహ్వానిస్తోన్నట్టు ఇంచార్జి ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు, ఐటిఐ నందు ఎలక్ట్రిషియన్ నందు 3,ఫిట్టర్ 15, సివిల్ నందు 7 సీట్లు ఖాళీగా ఉన్నాయి అని అన్నారు, ఈ నెల 26 వ తేదీ లోగా నేరుగా దరఖాస్తు చేసుకోగలరు అని తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రామాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి చిట్లూరు వద్ద బుధవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని వెంకటరమణ అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు రామాపురం మండలం నల్లగుట్ట పల్లెకు చెందిన పురం వెంకటరమణ బుధవారం రాయచోటి నుండి స్వగ్రామానికి వస్తుండగా చిట్లూరు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వెంకటరమణ కాలు నుజ్జు నుజ్జు కావడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి గాయపడిన వ్యక్తిని కడప రిమ్స్‌కు తరలిస్తుండగా వెంకటరమణ మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడని ఈ మేరకు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


# విశ్వసనీయత, విలువలు కలిగిన పార్టీ వైఎస్ఆర్ పార్టీ

## సమష్టి కృషితో వైఎస్ఆర్ పార్టీని బలోపేతం - తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం...

## 2029లో జగన్ను మరోమారు సీఎంను చేసుకునేంతవరకు కృషి చేద్దాం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభం





రాయచోటి, మేజర్న్యూస్: విశ్వసనీయత, విలువలు, సిద్ధాంతాలతో ప్రజా క్షేత్రంలో పురుడుపోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅని, సమిష్టి కృషితో వైయస్ఆర్పి పార్టీని బలోపేతం చేద్దామని వైఎస్ఆర్ సిపి నేతలు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణం బోస్ నగర్ లో నూతనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంబొత్స వంలో ఎంపీమిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, తంబల్లపల్లె ఎమ్మెల్యే ద్వారక నాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా తోడుగా ఉంటామని అన్నారు. ఎన్నికల అనంతరం తొలిసారిగా రాయచోటిలో నిర్వహించిన సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావడం హర్షదాయకమన్నారు. పార్టీని కొంతమంది స్వార్ధపరులు వదలడం మంచి పరిణామమన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అక్కేపాటి అమరనాధరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వైఎస్ఆర్ సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు సమిష్టిగా కార్యకర్తల కష్టాలలో పాలు పంచుకుంటామన్నారు. పేదల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అసలు చేయక ప్రజలును మోసగించారని,అదే జగన్ ప్రభుత్వం ఉంటే ఇప్పటికే ఎన్నో పథకాలు అందేవని ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు చెపుతున్నారన్నారు. ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటానని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తనను నాలుగు సార్లు నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని, వివిధ కారణాలతో ప్రస్తుతం ఓటమి చెందినా ప్రాణం ఉన్నంత వరకూ ప్రజా సేవ చేస్తూనే వుంటానన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి కానీ, ప్రశాంతతకు ఎల్లవేళలా తాను సహకరిస్తామన్నారు. ప్రతిపక్ష పాత్రను పటిష్టంగా పోషిస్తామన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉంటామన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, పార్టీని అన్ని రంగాలలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి బలోపేతం చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో రూ 2.50 లక్ష ల కోట్ల నిధులను డి బి టి ద్వారా అందించారన్నారు.ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలును అందించి, ప్రతి ఊరినీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ 6 పథకాలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు చెప్పినవాటిని అమలు చేయక ప్రజలను మోసగిస్తున్నారన్నారు. జిల్లా పార్టీ కార్యాలయానికి భవనాన్ని ఇచ్చిన మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డికి శ్రీకాంత్ రెడ్డి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మంత్రివర్యులు రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సమావేశంలో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తంబల్లపల్లె ఎంఎల్ఏ ద్వారక నాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, అధిక వార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇదేమి గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

నడిపించిందో ప్రస్తుతం కూడా అలాంటి పరిస్థితి వచ్చేలా రాజంపేటలో రాజకీయం కొనసాగుతుంది. ప్రస్తుతం పార్టీ అధికారంలో ఉండడంతో ఇన్చార్జిల పదవుల కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న మరి అధిష్టానం అతి త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని పలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### మూడు నెలల తర్వాత సంబరాలు ఎందుకు?

సుగవాసి బాలసుబ్రమణ్యం ఇన్చార్జిగా నియమితులయ్యారని సంబరాలు చేసుకుంటూ పత్రికలకు ప్రకటనలు ఇస్తున్న నాయకులను కొంతమంది పాత్రికేయులు అధికార ప్రకటన వచ్చిన సమాచారాన్ని తెలియజేయాలని అడగడం, వారు అందుకు ఓడిన అభ్యర్థి ఇన్చార్జిగా ఉంటారని సమాధానం ఇవ్వడంతో మరి ఓడి మూడు నెలలు పూర్తయి నాలుగో నెలలో ఇన్చార్జిగా నియమితులయ్యారని ఇప్పుడు సంబరాలు చేసుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ విధానాల ప్రకారం ఓడిపోయిన అభ్యర్థి ఇన్చార్జిగా ఉంటారని, అందుకే తమ నేత రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి అని సదరు అనుచరులు చెబుతున్న, గతంలో కూడా ఇన్చార్జిలే పోటీ చేస్తారని తెలుగుదేశం పార్టీ బల్లగుద్ది చెప్పింది. అయితే తీరా ఎలక్షన్ సమయానికి చాలాచోట్ల ఇన్చార్జిలు పోటీ చేయకుండా వేరే వారు పోటీ చేసిన సంఘటనలు చాలామంది జరిగాయి. కాబట్టి ఏదో తమ నాయకుని మెప్పుకోసం, లేక పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఇన్చార్జి పదవి ఎమ్మెల్యేతో సమానం కాబట్టి ఆ పదవి తమ నేతకు రావాలని ఆశపడడంలో తప్పులేదు కానీ అధికారికంగా అధిష్టానం ప్రకటించినది చెప్పడం మాత్రం ముమ్మాటికి తప్పేనని పలువురు తెలుగు తమ్ముళ్లు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. మరి మంగళవారం రాత్రి అధినేతతో యువ నేతతో జరిగిన సంభాషణ ఏమిటో, అక్కడ సమావేశంలో అధినేత వీరికి ఏయే విషయాలపై దిశా నిర్దేశం చేసారో ఆ సమావేశంలో ఉన్న వారికి మాత్రమే తెలుసు. అయితే బయట మాత్రం ఇన్చార్జి ప్రకటనలు అధికారికంగా వెలువడ్డాయి అంటూ సంబరాలు చేసుకోవడం చూస్తుంటే తొందరపడి ఒక కోయిల ముందే కూసింది అనే పాట గుర్తుకు వస్తుందని పలువురు చమత్కరిస్తున్నారు. మరి అధిష్టానం ఇన్చార్జిలో ప్రకటన చేసిందో లేదో అతి త్వరలోనే తేలనుంది.

### త్వరలోనే తెలనుందా?

అతి త్వరలోనే రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పంచాయతీ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని, ఇక్కడి సమస్యలు, రాజకీయ పరిణా మాలను అతి త్వరలోనే చక్కదిద్దుతామని యువ నేత నారా లోకేష్ ఆయన వద్దకు వెళ్లిన ప్రతి ఒక్కరికి సూచనలు చేశారు. మరి ఇన్చార్జిల ప్రకటనలు జరిగి ఉంటే వారే దక్కదిద్దుకోమని ఆదేశాలు ఇచ్చేవారు కానీ, అతి త్వరలోనే చక్కదిద్దుతామని ఎందుకు హామీ ఇచ్చారు ఎవరికీ అంతు పట్టని విషయంగా మారింది. గతంలో కూడా ఇన్చార్జిల ప్రకటనల విషయంలో పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్ర అధ్య క్షుని సంతకంతో సహా అధికారిక ప్రకటన వెలువడేది. అయితే ఓడిపో యిన వారే ఇన్చార్జిలుగా ఉంటారని అలాంటి ప్రకటన అయినా పార్టీ అధిష్టానం చేసి ఉంటే బాగుండేది. కానీ గతంలో ఉన్న ఆచారాలు, ఆనవాయితీలు ప్రస్తుత సమాజంలో కనిపించడం లేదు. మరి అలాంటి ఆనవాయితీలు, ఆదేశాలు పార్టీలలో ఎలా ఉంటాయని అనుకుంటున్నా రో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఎందుకంటే ఇన్చార్జిలే అభ్య ర్థులంటూ ప్రకటించిన అధినేత ఎన్నికల సమయంలో రాజకీయ సమీ కరణాలలో భాగంగా కొంతమందికి టికెట్లు నిరాకరించవలసిన పరిస్థితి ఏర్పడింది. మరి అలాంటప్పుడు భవిష్యత్తు లో పార్టీ అవసరాలకు అనుగుణంగా అక్కడ నాయకులు కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా నిర్ణయం తీసుకునే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి. ఎందుకంటే ప్రతి పార్టీ ముందుకు సాగాలంటే కార్యకర్తలు నాయకుల అభిప్రాయాలు తప్పనిసరి. కాబట్టి ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా అనుచరులే ప్రకటనలు గుప్పిస్తూ, ప్రసార మాధ్యమాలలో తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ, పార్టీ అధిష్టానం ప్రకటనను కూడా తామే చేస్తామంటే మాత్రం అది అత్యాశే అవుతుంది. మరి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ విషయంలో జరుగుతున్న గందరగోళం ఏమిటో, నాయకుల తికమకకు అడ్డుకట్ట ఎప్పుడో చూడాలి. మొత్తానికి ఎవరి ఆనందం వారిది, ఎవరు సంబరాలు వారివి,

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన సదస్సు




రాజంపేట రూరల్, మేజర్న్యూస్: అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట, సెప్టెంబర్ 18,19వ తేదిలలో ఐటీలో కృత్రిమ మేథస్సు, సాంకేతిక పరివర్తన అనే అంశంపై రెండురోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెన్సీ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్, తిరుపతి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, కార్పోరేట్ ట్రైనర్ జె దుర్గ, అలాగే కె యశ్వంత్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి అనుభవంతో ఆటోమేషన్, డేటా విశ్లేషణ, సైబర్ సెక్యూరిటీతోపాటు డీప్ లర్నింగ్, మిషన్ లర్నింగ్, జెనిటిక్ అల్గారిథమ్ లు, నేఛ్యురల్ లాంగ్వేజి ప్రాసెసింగ్ వంటి రంగాలలో కృత్రిమ మేథస్సు (ఏఐ) ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ వర్క్ షాప్లో విద్యార్థులు ఏఐ టూల్స్ మరియు సాంకేతికతపై ప్రాక్టికల్ శిక్షణ పొందారు. మొబైల్ అప్లికేషన్స్, ఆటోమేషన్ టూల్స్, ప్రిడిక్టీవ్ అనలటిక్స్ వంటి రంగాలలో ఏఐ ఆధారిత ప్రాజెక్టుల అభివృద్ధిపై ఆచరణాత్మక అనుభవాన్ని కల్గించారు. విద్యార్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాకుండా ఏఐ సాంకేతికతను వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఎలా ఉపయోగించుకోవాలో కూడా తెలుసుకున్నారు. తద్వారా భవిష్యత్తులో సాంకేతిక పరిణామాలకు తగిన పోటీ, సామర్థ్యాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు సాంకేతికత భవిష్యత్తును అన్వేశించే గొప్ప అవకాశం అలగే పరిశ్రమలో ఉన్నతస్థాయి సాంకేతిక పరినామాలకు సిద్ధమయ్యే అవకాశాలను అందిస్తోంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, సిఎస్ఈ (ఏఐ) హెచ్ఓడి డాక్టర్ టి హరికృష్ణ, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ పెంచలయ్య, స్వర్ణ సురేఖ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే చెందుతుంది కాబట్టి కబ్జా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా సుండుపల్లె విరూపాక్ష చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పలువురు ఆలయంలోని అర్చకుని పై ఫిర్యాదు చేయగా, అనేక దశాబ్దాలుగా ఆలయ సేవ చేస్తున్న తమపై పనికట్టుకుని ఆరోపణలు చేసిన విషయాన్ని జర్నించుకోలేక సదరు ఆలయ అర్చకులు ఆలయ అర్చక పదము నుండి రాజీనామా చేశారు. ఒక్కన్ని చేసి వేధించారని అయితే అందరి యొక్క అభిప్రాయాలను గౌరవిస్తూ తాను అర్చకుని పదవి నుంచి రాజీనామా చేస్తున్నట్లు అర్చకులు గడియారం సుబ్రమణ్యం శర్మ తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని, అన్యాక్రాంతమైన భూముల వివరాలను బాధ్యతగల పౌరులుగా సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వారి వెంట కార్యనిర్వహణ అధికారి కొండా రెడ్డి తదితరులు పాల్గొనారు.

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



తంబల్లపల్లి, మేజర్ న్యూస్. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని డియల్ పిఓ నాగరాజు తెలిపారు, బుధవారం ఎంపిడిఓ సురేంద్రనాథ్ తో కలిసి ఇట్నీనివారిపల్లి దగ్గర, మోడల్ స్కూల్ దగ్గర గల లేవుట్ లను పరిశీలించారు, వారిని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని సిబ్బందిని కోరారు, పూర్తి చేసిన వాటికి సకాలంలో బిల్లు చెల్లించాలి సూచించారు, ఆయన వెంట అర్ధబ్ల్యూఎస్ ఏ ఈ అశోక్ కుమార్,హౌసింగ్ ఏ ఈ సుజాత, పీఆర్ ఎ.ఈ హరినాథ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు చికిత్స అందించడం అభినందనీయం

-మానసిక దివ్యాంగుల పునరావాసం, చికిత్సకు పోలీస్ శాఖ సహకారం
-మనో బంధు ఫౌండేషన్ అంబులెన్సు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: మానసిక దివ్యాంగులను గుర్తించి వారికి వైద్య చికిత్స అందించడం ద్వారా సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా మనో బంధు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా ఎస్.పి .హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో మానసిక దివ్యాంగులను గుర్తించి పునరావాస కేంద్రానికి తరలించేందుకు వీలుగా 'మనో బంధు' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్సు వాహనాన్ని జిల్లా ఎస్.పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మానసిక దివ్యంగులను గుర్తించి వారికి చికిత్స అందించడంలో 'మనో బంధు ఫౌండేషన్' కు జిల్లా పోలీస్ శాఖ సహకారం ఉంటుందన్నారు. 'మనో బంధు ఫౌండేషన్' మేనేజింగ్ ట్రస్టీ బి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సహకారానికి తమ సంస్థ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులుగా ఉంటూ రోడ్లపై అనాధలుగా తిరుగుతున్న వారిని, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తమ సంస్థ అంబులెన్సు లో రిమ్స్ లోని మనో వ్యాధుల చికిత్స కేంద్రంలో సంరక్షించడం జరుగుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు గారు, అదనపు ఎస్పీ (ఏ.ఆర్) ఎస్.ఎస్.వి కృష్ణారావు, మనో బంధు రీజనల్ కో-ఆర్డినేటర్ పి. శివారెడ్డి, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు పి.విష్ణువర్ధన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పి.కుమారస్వామి రెడ్డి,బి.సరస్వతి పాల్గొన్నారు.

# మెడికల్ సీట్లు ప్రైవేటీకరణ భాగస్వామంపై ప్రభుత్వం పునరాలోచించాలి

## మెడికల్ సీట్లు ప్రైవేటీకరణపై ప్రభుత్వం పునరాలోచించాలి : డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



బద్వేల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్ల విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చూడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తెలిపారు. స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనం నందు కమ్యూనిస్టు పార్టీనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) కి మెడికల్ సీట్లు విషయం పై నిర్వహించలేమని లేఖ రాయడం వలన ఎంబీబీఎస్ చేసి డాక్టర్లు కావాలనే కల పేద విద్యార్థులకు కలగానే మిగిలిపోయే ప్రమాదం వుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే సెల్ఫ్ ఫైనాన్స్ వస్తె రద్దు చేస్తామని చెప్పి ఆ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ సీట్లు భర్తీ చేయాలనే విధానం వలన పేద విద్యార్థులకు,తమ పిల్లలను డాక్టర్లు చేయాలనే తల్లిదండ్రులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం వుంది అన్నారు.ముఖ్యంగా పులివెందుల మెడకల్ కాలేజీకి కేటాయించిన 50 మెడికల్ సీట్లను నిర్వహించలేమనీ చెప్పడం వెనుకబడిన రాయలసీమ ప్రాంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు.విద్యార్థులు ఇప్పటికే లాంగ్ టర్మ్ పేరుతో నీట్ కు కోచింగ్ లు తీసుకుంటూ లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు.ఇప్పుడు ఈ విధానం కారణంగా ఎంబీబీఎస్ సీట్లు మరింత ఖరీదు అయ్యే అవకాశం వుంది అన్నారు. ఈ విధానం ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభదాయకం అన్నారు. ఒకవైపు ఇతర రాష్ట్రాలు మెడికల్ కాలేజీలు, సీట్లు అధికంగా కేటాయించమని అడుగుతుంటే కూటమి ప్రభుత్వం వద్దు అనడం విడ్డూరంగా వుంది అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మెడికల్ సీట్లు భర్తీకి చర్యలు చేపట్టాలని వెనక్కి పంపే నిర్ణయాన్ని పునరాలోచించాలని లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్ తో ముడిపడి వున్న విషయం కావున ప్రభుత్వం మెడికల్ సీట్ల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు.సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ,ఎస్ కే ఆదిల్, ఉపాధ్యక్షులు ఎస్కే ఫాతిమా, యువరాజ్, సహాయ కార్యదర్శి ఎస్కే ఖలీల్ భాషా, మా పేరా, ట్రెజరర్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిగా, వైయస్ షర్మిలా రెడ్డిని సిఎంగా చేయడమే లక్ష్యం

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి
## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, విజయ జ్యోతి



కడప సిటి మేజర్ న్యూస్: రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్ డి విజయ జ్యోతి ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముందుగా విశ్వేశ్వరయ్య సర్కిల్ నుండి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వరకు బాజా భజంత్రీలతో, బాణాసంచాతో, ర్యాలీ అట్టహాసంగా చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశానికి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్ అధ్యక్షత వహించారు. జిల్లాలో పార్టీ పటిష్టత కోసం తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని గుండ్లకుంట శ్రీరాములు చెప్పారు. జిల్లాలో నాయకులను కార్యకర్తలను అందర్నీ కలుపుకొని పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. జిల్లా అధ్యక్షురాలుగా తనకు బాధ్యతలు అప్పగించి నందుకు ఏఐసీసీ చీఫ్ సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, యువనేత రాహుల్ గాంధీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డికి, ఇందుకు సహకరించిన తులసిరెడ్డికి మిగతా సీనియర్ నాయకులకు విజయ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలంలో జిల్లా, మండల పరిషత్, పంచాయ తీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రాబోతున్నా యని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషించే విధంగా కృషి చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం చంద్రబాబు పాలన పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటందుకు ప్రధాన కారణం సూపర్ సిక్స్ పథకాలేనని వంద రోజులు కావస్తున్నప్పటికీ సామాజిక పెన్షన్ పథకం తప్ప మరి ఏ పథకం అమలు కాలేదని ధ్వజమెత్తారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకుండా రైతులను వంచించాడని నిప్పులు చెరిగారు తల్లికి వందనం పథకం అమలు చేయకుండా విద్యార్థులను, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చంద్రబాబు నిరుద్యోగ యువతను మోసం చేశాడని చెప్పారు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయకుండా మహిళలకు అపద్దాలు చెప్పి మోసం చేయడం దారుణమన్నారు అప్పుల విషయంలో జగన్ విమర్శించిన చంద్రబాబు చేసే దేమిటని ప్రశ్నించారు ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ 16 నాటికి రాష్ట్ర ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. జిల్లాకు మంత్రి పదవి ఇవ్వకుండా కడప జిల్లాకు చంద్రబాబు అన్యాయం చేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా, వైయస్ షర్మిలా రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆత్మవిశ్వాసంతో కృషి చేయాలని తులసిరెడ్డి ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ అలీ ఖాన్, అల్లా బకాష్, నగర అధ్యక్షుడు టికే అఫ్జల్ ఖాన్, ప్రముఖ సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్,ధృవ కుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య, శ్యామలమ్మ,నాసర్ అలీ,సిరాజుద్దీన్ , సుజాత రెడ్డి, అచ్యుత రావు, సుబ్రహ్మణ్యం శర్మ, చంద్ర శేఖర్ రెడ్డి, మల్లెం విజయ భాస్కర్, పుల్లయ్య, కదిరి ప్రసాద్ గౌడ్, నాగరాజు, వినయ్, మహబూబ్ భాషా,రఫీ నాగరత్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# టీటీడీ సేవ శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో నారాపుర వెంకటేశ్వర స్వామి గుడిలో పౌర్ణమి వేడుకలు



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిటిడి శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను రథముపై గర్భగుడి చుట్టూ ప్రాకార మహోత్సవము కన్నుల పండుగ జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో టిటిడి అర్చకులు శ్రీనాథస్వామి, శ్రీవారి సేవ సమితి అధ్యక్షుడు సుధాకర్ గుప్తా, కమిటీ సభ్యులు, గంగన బోయిన రాధాకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్.శ్రీనివాస గుప్తా, రామ చౌడయ్య, సురేష్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం




పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్" కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులతో కాలేజ్ వద్ద నుండి పోరుమామిళ్ల పట్టణం వరకు స్వచ్ఛ భారత్ నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ హరిబాబు, కళ్యాణ్ కుమార్, డాక్టర్ నగేష్, డాక్టర్ మల్లిఖార్జున, పీరయ్య, పర్వీన్, సబిత, నరసింహా రెడ్డి, శ్రీనువాసులు, పిడి నరసింహ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్కేవ్యాలీలో స్వచ్ఛతా హీ సేవా

## - ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ తిరుపతి రెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయలో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తిరుపతి రెడ్డి తెలిపారు. బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం-14 ఆధ్వర్యంలో విద్యార్థులు క్యాంపస్ లోని చెత్త చెదారం, పెరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 17 నుంచి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందుకు అనుగుణంగా కృషి చేయాల్సిన అవస్యకత ఉందన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ద్వారా ఆరోగ్యంగా ఉంటామని, అప్పుడే దేశాభివృద్ధికి బీజం వేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మధుసూదన, అధికారి డాక్టర్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసం పెంపుదలకు క్రీడల్లో రాణించాలి

### - కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం పెంపుదలకు క్రీడల్లో పాల్గొని రాణించాలని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాఠశాల చెందిన విద్యార్థి జి.వి.కృష్ణ యోగా అండర్-17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి జోనల్ స్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. అలాగే విద్యార్థికి తర్ఫీదిచ్చిన యోగ మాస్టర్ కృష్ణప్రసాద్ ను కరస్పాండెంట్ అభినందించారు. భవిష్యత్తులో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని విధ్యార్థి కృష్ణను ఆకాంక్షించారు.

## పరిశుభ్రతపై ఎంపిడిఓ అవగాహన




వేంపల్లె, మేజర్‌న్యూస్: పరిశుభ్రతపై స్థానిక ఎంపిడిఓ దివిజ సంపతి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్వచ్ఛతా హీ సేవా లో భాగంగా ఆమె స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛత పరుగు, సైక్లతాన్, మ్యారథాన్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటవచ్చని, మనం ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే నెల 2వ తేది వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలును విస్మరించిన కూటమి ప్రభుత్వం

### వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి సిఐటియు డిమాండ్




జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు సిఐటియు నాయకులు దాసరి విజయ్ ఎన్జీ హోమ్ లో విలేకరులతో మాట్లాడుతూ టిడిపి పార్టీ అగ్ర నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వాని కంటే మరిన్ని మెరుగైన పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ గెలిచి ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయకపోవడంతో ప్రజల చేతుల్లో డబ్బులు లేక పెరుగుతున్న నిత్యవసర ధరలను భరించలేక పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు.మధకాలన్నీ అటకెక్కించే యోచనలో ఉన్నారేమోనని ఏపీ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాల జెండాలు ఎన్ని మారిన రాజకీయ పార్టీల అజెండా మాత్రం ఒక్కటే రాష్ట్ర ప్రజలను వంచించడమే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఎందుకు అమలు చేయలేకపోతున్నారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఒంటరి మహిళ పెన్షన్‌లేదు. తల్లికి వందనం లేదు. ఒక ఇంటికి 3 సిలిండర్లు. లేవు 18 సంవత్సరాలు దాటిన మహిళకు నెలకు 15 వందలు లేవు. చేనేతలకు ఉచి కరెంటు 5 వందల యూనిట్లు మంగళం. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం. విద్యార్థులకు స్కాలర్షిప్లు. ఇవి కాక. ఇంకా మరెన్నో సూపర్ సిక్స్‌లో ఉన్న పథకాలు అన్నిటిని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురిసినందున పొలాలలో పైర్లు వేయక ఎక్కడ చెయ్యడానికి ఏపనులు లేక కూలి నాలి చేసుకునే ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే వారు ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను అమలు చేసి అర్ధాకలితో ఉన్న ప్రజలను ఆదు కోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో భీమ. వెంకటేష్‌నాయక్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీసేవ కార్యక్రమం స్వయం పరిశుభ్రత అత్యవసరం: మున్సిపల్ కమిషనర్




జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛత హి సేవ ప్రోగ్రాం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం మారథాన్ 2కె రన్ మరియు దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ మరియు మలాతిన్ మందుతో పిచికారి చేయించి బ్లీచింగ్ చల్లించడం జరిగింది. మరియు మున్సిపల్ శానిటరీ వర్కర్లకు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, మెప్మా సిబ్బంది, మరియు 10 సచివాలయాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛత హి లో మెడికల్ క్యాంపు

### బీపీ, షుగర్ పరీక్షలు




ముద్దనూరు మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా సఫాయి సురక్ష శివాయ్ కార్యక్రమం కింద ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముద్దనూరు మండల ఈవోపీఆర్డి వీరభద్రుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి , హాజరయ్యారు. సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో పంచాయతీ ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులకు బీపీ, షుగర్ పరీక్షలు చేయడం జరిగింది. అలాగే జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉన్నవారికి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇందిరమ్మ, ముస్కీన్ , హెల్త్ అసిస్టెంట్ ఓబులేసు, పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, నీలవేణిలు పాల్గొన్నట్లు తెలిపారు.

## మందుల దుకాణాలలో విస్తృత తనిఖీలు

### దుకాణాలలోని రికార్డులను, స్టాక్ లిస్టును పరిశీలన



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని మందుల దుకాణాలను ఏడి నాగ కిరణ్ ఆదేశాల మేరకు డ్రగ్ ఇన్స్పెక్టర్లు మాధవి జయరాముడు కేసవ రెడ్డిలు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ దుకాణాలలోని రికార్డులను, స్టాక్ లిస్టును తనిఖీ చేశారు మత్తుమందులను విక్రయించరాదని దుకాణ యజమానులకు సూచించారు. ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని అలా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అలాగే ప్రభుత్వం నిషేధించిన మత్తుమందులను విక్రయించరాదన్నారు.

## కుష్టు- టీవీ వ్యాధుల నిర్మూలపై అవగాహన కార్యక్రమం




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" లోని జాతీయ సేవా పథకము విభాగము, ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల మరియు ఆరోగ్య విభాగం, చిన్నరంగాపురం వారు సంయుక్తంగా 'కుష్టు వ్యాధి నిర్మూలన', 'టీబీ వ్యాధి నిర్మూలన', 'పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా' అవగాహనా కార్యక్రమం బుధవారం 18 సెప్టెంబరు కళాశాలలో జరిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ , జాతీయ సేవ పథకము అధికారులు డాక్టర్ జయమ్మ మరియు డాక్టర్ నివేదిత పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులు మంచి పరిశుభ్రత పాటించి, తమ పరిసర ప్రాంత ప్రజలకు ఇటువంటి వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య విభాగం అధికారులు అయిన సి. సుబ్బారెడ్డి, ఉప పారామెడికల్ అధికారి, బి. ఎన్. నాయక్, టీబీ ఎంపిహెచ్‌ఎస్, ఎమ్. భాగ్యలక్ష్మి, టీబీ పర్యవేక్షకులు, సుమలత, పొగాకు కౌన్సిలర్, ఎమ్. శైలజ, ఏఎన్‌ఎమ్ చిన్నరంగాపురం విచ్చేసారు. కుష్టు వ్యాధి ప్రధమంగా ఎలా గుర్తించవచ్చో సి. సుబ్బారెడ్డి, ఉప పారామెడికల్ అధికారి సులువుగా వివరించారు. కుష్టు వ్యాధి మరియు చర్మ సంబంధిత వ్యాధులకు తగు చికిత్స ఇవ్వటానికి ఏ సమయంలో అయినా విద్యార్థులకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. టీబీ వ్యాధి ఎలా సోకుతుందో ఎమ్. భాగ్యలక్ష్మి, టీబీ పర్యవేక్షకులు విద్యార్థులకు తెలిపి, ఉచితంగా మందులు కోసం తమని సంప్రదించాలని విద్యార్థులకు తెలిపారు. పొగాకు దూరంగా ఉండాలని, పొగాకు తీసుకోవటం, పొగ త్రాగటం వలన వచ్చే దుష్పరిణామాలు విద్యార్థులకు సవివరంగా సుమలత, పొగాకు కౌన్సిలర్ వివరించారు. బి. ఎన్. నాయక్, టీబీ ఎంపిహెచ్‌ఎస్, సీజనల్ వ్యాధుల నివారణకు పలు సూచనలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం చెన్నారెడ్డి పేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడుసిద్దు బాలిరెడ్డి 53 సం"లు సెకండరీ గ్రేడ్ టీచర్. ఇతను నెల్లూరు జిల్లా పంద్రంగి ఎంపిపీస్కూల్ నందు పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం చెన్నారెడ్డి పల్లెలో గుండెనొప్పి రాగా పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా, అక్కడ వైద్యులు అప్పటికే పరీక్షించగా చనిపోవడం జరిగిందన్నారు.ఆయన మృత దేహానికి సీతారాంపురం ఎం.ఇ.ఓ ఉపాధ్యాయులు, పోరుమామిళ్ల రీజియన్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, బంధువులు,ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులు అర్పించడం జరిగింది.

## చెకుముకి సైన్స్ గోడ పత్రికలు ఆవిష్కరణ



పులివెందుల, మేజర్ న్యూస్ : చెకుముకి సైన్స్ గోడ పత్రికలను పులివెందుల బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు గంగాధర్ రెడ్డి ఆవిష్క రించారు. శాస్త్రీయ సమాజ నిర్మాణమే ధ్యేయంగా జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని రాష్ట్రపతి అవార్డుగ్రహీత గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ నెల 25న పాఠశాల స్థాయి లో జరిగే సైన్స్ సం బరాలలో విద్యార్థులంతా పాల్గొనాలని కోరారు . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి, జనవిజ్ఞాన వేదిక దశాబ్దాలుగా చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయటకు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు జే.వి.వి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తుంది అన్నారు. కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకిశెట్టిపల్లెలో అమ్మపేరుతో మొక్కలు నాటే కార్యక్రమం




మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : పట్టణంలోని స్థానిక శివానగర్ పరిసరాలలో స్థానిక బిజెపి నాయకులు బండి ఆనంద్,జర్మన్ రాజు,శరత్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్క అనే నినాదంతో అయ్యప్ప దేవస్థానం నందు మొక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులతో ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయభారతి విద్యాసంస్థల అధినేత సేతు,జనసేన నాయకులు రాందాస్ చౌదరి,మైఫోర్స్ మహేష్,జంగాల శివరాం,విద్యోదయ విద్యాసంస్థల అధినేత శ్రీనివాసులు,గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయభారతి విద్యాసంస్థల అధినేత మాట్లాడుతూ దేశం కోసం నిత్యం శ్రమిస్తూ,రాష్ట్రం కోసం నిత్యం శ్రమిస్తున్న ప్రధానమంత్రి మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,శాసనసభ్యులు షాజహాన్ బాషా,తల్లిని ఆదర్శంగా తీసుకొని వీరి జ్ఞాపకార్థంగా ఒక్కొక్క మొక్కని నాటడం జరిగిందని పట్టణంలో ప్రజల పట్టణంలో ప్రజాప్రతినిధులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ గృహాల నందు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిశుభ్రతను కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి,ఇతర అధికారులు,వైస్ ఎంపీపీ డిష్ రమణ,మల్లె నాయక్,హేమంత్,ఆనంద నాయుడు,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మీది రెడ్‌బుక్ పాలన అయితే... మాది గుడ్ బుక్ పాలన

## మదనపల్లె ఎమ్మెల్యే ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ స్పష్టం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మాది 2029లో గుడ్‌బుక్ పాలన వస్తుందని,వైసిపి మదనపల్లె ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ గుడ్‌బుక్ థియరీ రాయచోటిలో జరిగిన అన్నమయ్య జిల్లా వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆకట్టుకున్న నిస్సార్ అహమ్మద్ ప్రసంగించారు.రెడ్ బుక్ ద్వారా అరాచక పాలనకు మంత్రి నారా లోకేష్ ఆద్యుడైతే గుడ్ బుక్ ద్వారా సుపరిపాలనకు శ్రీకారం చుడతామని మదనపల్లె వైసిపి ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.రాయచోటిలో అన్నమయ్య జిల్లా వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొని తనదైన శైలిలో ప్రసంగించి కార్యకర్తల మనసు దోచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ రెడ్ బుక్ ద్వారా అరాచక పాలనకు,దాడులు దౌర్జన్యాలకు ఊతం ఇచ్చేవిధంగా భయభ్రాంతులకు గురిచేయడం జరిగిందని వ్యాఖ్యానించారు. కానీ తాము గుడ్ బుక్ ద్వారా ఇప్పుడు ఉన్న కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అధికారం వచ్చిన వెంటనే సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా ఎవరైతే పారదర్శకంగా విధులు నిర్వహిస్తారో అలాంటి అధికారులను గుర్తించి వారికి తగిన విధంగా గౌరవం కల్పిస్తామన్నారు.మరోవైపు ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని,అపరిష్కృతంగా ఉన్న సమస్యలు అధికారంలోకి వచ్చిన వెంటానే సరిదిద్దడం గుడ్ బుక్ సిద్ధాంతమన్నారు.దీనిపై వైసిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఎంపి మిథున్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సైతం ప్రశంసలు కురిపించారు.

# రాజకీయ చతురుడు,మాజీ మంత్రి అర్. రాజగోపాల్ రెడ్డి 11వ వర్ధంతి

లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీనియర్ రాజకీయ నేతలలో మాజీ మంత్రి కీర్తిశేషులు రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి ఒకరు. రాష్ట్రంలోని సీనియర్ నాయకుడు, పేదల పాలిటి పెన్నిధి, అహింసవాదిగా పేరుగాంచిన వారిలో మాజి మంత్రి అర్. రాజగోపాల్ రెడ్డి ఒకరు. 1933 అక్టోబర్ 20న ఉమ్మడి కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం రెడ్డివారి పల్లె గ్రామంలో కీ. శె. మాజీ సర్పంచ్ రెడ్డప్పగారి గురివిరెడ్డి, ఓబులమ్మలకు తృతీయ పుత్రుడుగా ఆయన జన్మించారు. లక్కిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తిచేసి, రాయచోటి నందు ప్రాథమికోన్నత విద్య, మదనపల్లి నందు ఎస్.ఎస్.ఎల్.సి, ఎఫ్ఏ విద్య పూర్తిచేసి అనంతరం అనంతపురం నందు ఇంజనీర్ విద్యను పూర్తి చేశారు. కర్నూల్‌లో ఇంజనీరుగా నీటిపారుదల శాఖలో పనిచేశారు. మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి తాత వేంపల్లి నాగిరెడ్డి గారి కుమార్తె హేమలతమ్మను వివాహం చేసుకున్నారు. మాజి మంత్రి అర్ రాజగోపాల్ రెడ్డి కి ఒక కుమార్తె రాధమ్మ, అల్లుడు మాజీ ఐపీఎస్ అధికారి ఎం. అర్. పి. రెడ్డి. ఇద్దరు కుమారుల లో. పెద్ద కుమారుడు రాయచోటి టిడిపి ఇంచార్జ్ లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే అర్. రమేష్ కుమార్ రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు అర్. శ్రీనివాసులు రెడ్డి. స్వయాన సోదరుడు కీ.శె.మాజీ కడప జెడ్పీ చైర్మెన్ అర్. సూర్యనారాయణ రెడ్డి, కీ.శే.కడప మాజీ ఎంపీ కందుల ఓబుల్ రెడ్డి ప్రోత్సాహంతో 1959 ఇంజనీరు వృత్తికి రాజీనామా చేసి ఆయన రాజకీయ అరంగేట్రం చేశారు. 1962లో లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిచెందారు . 1967లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా మొదటి సారి గెలుపొందినారు.1972 లో రెండవసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలుపొంది జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొని నారు. 1973లో నీటిపారుదల శాఖ మంత్రిగా కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి పీ.వీ. నరసింహారావు మంత్రివర్గంలో పనిచేశారు. 1977 లో జనతా పార్టీలో పోటీ చేసి ఎమ్మెల్యే గా ఓటమి పొం దారు. మాజి ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ 1983 లో స్థాపించిన టిడిపి పార్టీ నుంచి మూడవసారి ఎమ్మెల్యేగాను, 1985 నాల్గవసారి టిడిపి పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలుపొంది మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మంత్రివర్గంలో రోడ్డు రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టి. రామారావు గాలివీడు సందర్శించిన నిమిత్తం లక్కిరెడ్డిపల్లికు వస్తూ మార్గమధ్యంలో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుతో మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి తన ఇంజనీర్ అనుభవంతో పాపాగ్ని నదిపై గాలివీడు వద్ద వెలిగల్లు ప్రాజెక్టు నిర్మాణం రూపురేఖల గురించి వివరించి ప్రాజెక్టుకు రూపకల్పన జరిగేలా ఒప్పించిన ఘనత ఆయనకు దక్కింది. రాష్ట్రంలో 65 సంవత్సరములు నిండిన వృద్దులకు పెన్షన్ విధానము అమలు చేయాలని ఎన్ టి రామారావును దృష్టికి తీసుకువచ్చి ఆయన చేత అమలుచేయాలి అని పట్టుపట్టి కార్యరూపం దాల్చే లా చేసిన ఘనత



రాజగోపాల్ రెడ్డిది అని పలువురు చెప్పేవారు. 1989 లో 5 వసారి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.1994 లో 6వ సారి ఎమ్మెల్యే గా కాంగ్రెస్ నుంచి పోటీచేసి ఓటమి చెందారు. 1999 లో ఆయన పెద్దకుమారుడు అర్.రమేశ్ కుమార్ రెడ్డి నీ టిడిపి ఎమ్మెల్యే గా పోటిచేయించి గెలిపించికొగలిగారు. అప్పటినుంచి క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ 2013 సెప్టెంబర్ 18 న తిరుపతి లో గుండెపోటుతో ఆయన మరణించారు.

**నేతలతో ఆర్ ఆర్ అనుబంధం**

దేశ, రాష్ట్ర నేతలతో మాజి మంత్రి అర్. రాజగోపాల్ రెడ్డి సన్నిహితంగా ఉండేవాడు. మాజీ ప్రధానమంత్రులు శ్రీమతి ఇందిరాగాంధీ, వాజ్ పాయి, పీ,వీ నరసింహారావు, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, మాజీ ముఖ్యమంత్రులు ఎన్. జనార్ధన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి,కె. రోశయ్య, ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్. చంద్రబాబు నాయుడు లతో దగ్గర అనుబంధాన్ని ఏర్పరచుకున్న రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఒక రాజకీయ మహర్షి అని, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దైవాంత సంభూతుడని చెప్పేవారు. మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నీ రాజకీయంగా విమర్శించినా రాష్ట్రంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగంగా ఉన్నాయని కొన్ని సందర్భాల్లో ఆయన అంటుండేవారు.మాజి మంత్రి అర్. రాజగోపాల్ రెడ్డి చేసిన సేవలు ప్రజలకు గుర్తుంచుకునే విధంగా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో రాయచోటి,కడప ప్రాంతాలలో వెలిగల్లు ప్రాజెక్టు,కుషావతీ, కొనేటివాగు,గంగనేరు, బుగ్గవంక, పాలెం చిన్న పోతుల పల్లి, పించా ప్రాజెక్టులను రూపకల్పన చేయుటలో ఆయన పాత్ర ఉంది.మాజీ మంత్రి కీర్తిశేషులు రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి 11వ వర్ధంతి హేమలతమ్మ వైయస్సార్ రాష్ట్ర ప్రతినిధి మాజీ శాసనసభ్యులు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆర్ ఆర్ ఆర్ ఘాట్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాజీ ఎస్సీ నాగేంద్ర రెడ్డి రిలయన్స్ నాగిరెడ్డి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు నియోజవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం



పీలేరు మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా కలెక్టర్ కలిసి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రామపంచాయతీ కార్మికులకు గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని అర్జీ ఇవ్వడం జరిగింది, గౌరవ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి ఇచ్చి నటువంటి హైకోర్టు ఆర్డర్ ను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా పంచాయతీ అధికారి వారితో మాట్లాడి మీకు ఉత్తర్వులు ఇస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రామపంచాయతీ నాయకులు డి వెంకటరామయ్య రాష్ట్ర అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వి రాము, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యస్. సురేంద్రబాబు ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం, ప్రస్తుత చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు డి. శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు సిఐటియు నాయకులు చిత్తూరు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి సురేంద్రన్ గారు, సిపిఎం పార్టీ జిల్లా అధ్యక్షులు వాడా గంగరాజుగారు పంచాయతీ కార్మికులు అంజమ్మ, వీరప్ప, శ్రీనివాసులు, వెంగమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ సిటిజన్లకు ఉచిత దంత పరీక్షలు

మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : ఆపిల్ డెంటల్ వైద్య నిపుణులు ఎపి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులకు రెండు పర్యాయములు ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య సేవలను అందించారని రాష్ట్ర ఉపా ధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక ఆపిల్ డెంటల్ హాస్పెటల్ నందు వైద్య నిపుణులు ఎన్.ముని గోపాల కృష్ణతోపాటు పలువురుకి ఉచిత దంత చికిత్సలు అందించారు.ఈ సేవలను ఈహెచ్‌సి వున్న వారు, సీనియర్ సిటీజన్స్ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

# మ్యాప్ రీడింగ్ పోటీలలో మిట్స్ విద్యార్థికి బంగారు పతకం

## ప్రశంసించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి



కురబలకోట,మేజర్‌న్యూస్: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన క్యాడెట్ కె.రేవంత్ కుమార్ మ్యాప్ రీడింగ్ పోటీలో బంగారు పతకం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ (ఏఐటీఎస్సీ-2024)లో ప్రతిభ కనపరిచిన ఈ క్యాడెట్ కు ఈ ఘనత లభించిందన్నారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల నుంచి 91 మంది క్యాడెట్లతో కూడిన డైరెక్టరేట్ పోటీదారులు అద్భుతమైన ప్రదర్శన చేశారని,అందులో మిట్స్ ఎన్.సి.సి కేడెట్ భాగస్వామి అవడం గర్వంగా ఉందన్నారు.వరుసగా 10 క్యాంపులలో పాల్గొని ఈ ఘనత సాధించిన ఈ విద్యార్థిని మరియు తండ్రి కె.రవీంద్ర తల్లి కె.కళావతిలకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు మెరిట్ యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు ఈ క్యాడెట్ అభినందనలు తెలియజేశారు.

# డ్వాక్రా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : బ్యాంకర్లు డ్వాక్రా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం జనార్దన్ రావు, డిఆర్‌డిఎ పిడి ఆనంద్ నాయక్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మహిళ పారిశ్రామికవేత్త ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా సబ్సిడీ లోన్స్ ఇవ్వాలన్నారు. బ్యాంకులో పది రూపాయల నాణేలను తీసుకోవాలన్నారు అర్హులైన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు అలాగే అన్ని అగ్రికల్చర్ అనుబంధ రంగాలకు రుణాలను మంజూరు చేయాలన్నారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో కెనరా బ్యాంక్ ఆదరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపిఎం ధనుంజయ్, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ కృష్ణ చైతన్య, సిపిసి కౌన్సిలర్ దివాకర్ నియోజకవర్గంలోని ఏపీఎంలు,బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్లోకా విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక శ్లోకా పాఠశాల విద్యార్థులు స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ బి.నవనీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ప్రతిభ చూపిన విద్యార్థుల పట్ల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బి.వీరారెడ్డిలు అభినందించారు. వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఖోఖో అండర్-17 ఎం.మణిదీప, రన్నింగ్ అండర్-17 పార్థసారథి, వాలీబాల్ లో అఖిల్, విజయ్ గోపాల్ రెడ్డి, ఖోఖో అండర్-14 వై. మణికంఠ ఎంపి కయ్యారు. చదువులతో పాటు క్రీడల్లో కూడా మక్కువ చూపి, రాణించాలని విధ్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పిఇటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని తీసుకొస్తాం

### జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి



కడప ఎర్రముక్కపల్లె, మేజర్ న్యూస్ : జిల్లాలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకుని కాంగ్రెస్ పార్టీకి నూత నుత్తేజాన్ని తీసుకొస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన ఎన్ డి విజయ జ్యోతి అన్నారు విజయ జ్యోతి మీడియా సమావేశంలో మాట్లాడారు దేశం, రాష్ట్రం అబివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు . కార్యకర్తలకు అండగా నిలబడి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు అందరం కుటుంబ సభ్యుల్లా, సైనికుల్లా సమన్వ యంతో పని చేస్తామని చెప్పారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రధమ స్థానంలో ఉండేందుకు కృషి చేస్తామని చెప్పారు తనకు జిల్లా బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ చీఫ్ సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, యువత నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, తులసి రెడ్డిలకు విజయ జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోందని చంద్రబాబు ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలు చేయక పోవడం చంద్రబాబు అసమర్థతను మరో సారి బురుజు వైందని చెప్పారు, టిడిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసి 2026 స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ విధి విధానాలను రూపొంది స్తామన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అందరం కలిసి కట్టుగా పనిచేస్తామని చెప్పారు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వేచ్ఛతా హి సేవా




పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వేచ్ఛతా హి సేవా కార్య క్రమంలో భాగంగా మొక్కలను నాటడం, ప్రతిజ్ఞ, మానవ హారం కార్యక్రమాలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కడప ఎల్.డి.ఎమ్.జనార్ధన్ గారు, కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్. కృష్ణ చైతన్య గారు, సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్. దివా కర్ వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ మాట్లాడుతూ మొక్కలు నాటడం, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేసిన విధంగా పర్యావరణాన్ని కాపాడుకోవడానికి సమయాన్ని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఒ. బాలనారాయణ, డా.కె.విజయలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. శ్రీనివాసరెడ్డి, డా.రమీజ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవలో - శుభ్రత పరిశుభ్రత



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని స్థానిక లింగాల పంచాయతీ నందు బుధవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్ ఆవరణంలోనూ మరియు ఆఫీసులో యందు చెత్తాచెదారం పిచ్చి మొక్కలు లాంటిది క్లీనింగ్ చేశామన్నారు. ఎంపీడీవో లోకేశ్వరరావు ,మాట్లాడుతూ మన లింగాల మండలంలో అన్ని గ్రామాలలో స్వచ్ఛత హీ సేవ ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో శుభ్రత పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటించడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఈ కార్యక్రమాలునిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో గంగరాజు, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ సోమ సుందర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది,ఆ గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# మినీ గురుకులాన్ని తనిఖీ చేసిన రాజంపేట సబ్ కలెక్టర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట లో ఉన్న మినీ గురుకులం పాఠశాలలో ఇటీవల పలు సమస్యలు విద్యార్థులే చేసుకుంటున్న సందర్భాన్ని పలు దినపత్రికలలో వచ్చిన విషయం విధితమే, ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం రాజంపేట సబ్ కలెక్టర్ నిధియా దేవి తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా విద్యార్థుల పట్ల విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కోడూరు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పలు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా పనులు మంజూరు చేయమని ఆయనను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశ మందిరము నందు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ప్రజా సమస్యలను విన్నవించినట్లు ఆయన తెలిపారు.

# రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజును సన్మానించిన టిడిపి నాయకులు



ములకలచెరువు, మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజును బుధవారం మండలం లోని బురకాయలకోట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు ముత్తుకూరు మౌలా, రాష్ట్ర పాల ఏకరి సాధికార సమితి సభ్యులు జెసిబి సుధాకర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగానే జగన్మోహన్ రాజుకు పూలమాలలు, దుశ్శా లవులతో ఘనంగా సన్మానించారు. పార్లమెంట్ అధ్యక్షుడు దృష్టికి సమస్యలను విన్నవించడం జరిగిందని నాయకులు తెలిపారు. అలాగే మండలంలో కార్య కర్తలకు, నాయకుల సమస్యలు పరిష్కారా నికి కృషి చేస్తానని, పార్లమెంట్ పరిధిలోని నాయకులకు కార్య కర్తలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మీరు వచ్చి తనని కలవచ్చని తమతో పేర్కొన్నట్లు నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణంరాజు, వహద్, ప్రసాద్ పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌ను కలిసిన మేడ విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి ని బుధవారం మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నందలూరు మండలంలోని అన్నమయ్య డ్యాం వరదల్లో పలు గ్రామాలలో నష్టపోయిన వరద బాధితులకు గత ప్రభుత్వంలో నష్టపరిహారం చెల్లించామని.గత పాలకులు తప్పుడు దువ్వపత్రాలు మంజూరు చేసి అధికారులను బాధ్యులను చేశారు. దీనిపై పూర్తి విచారణ చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ ని తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి కోరడం జరిగినది. దీనికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి దీని వెనక ఎవరు ఉన్నా కానీ వదిలే ప్రసిక్తే లేదని చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యెద్దల విజయసాగర్, లేబక సర్పంచ్ నరసయ్య. టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, సత్తుపల్లి వెంకటేష్, టంగుటూరు హరి తదితరులు పాల్గొన్నారు,